RNI TEL TEL 2024/89323.

# జనసంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 123 | జూన్ 01 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 123 | JUN 01 Sunday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ఫిర్యాదుదారులక
ు అందుబాటులో
పోలీసులు

2

# రెండో సారీ ఆర్‌సీబీదే

**అహ్మదాబాద్ జనసంఘర్షణ**

ఐపీఎల్ 2026 ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ అజేయంగా 75 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కీలక సమయంలో బాధ్యతాయుతంగా ఆడిన కోహ్లీ మరోసారి తన అనుభవాన్ని నిరూపించాడు.



బౌలర్ల అద్భుత ప్రదర్శన

టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న ఆర్‌సీబీ బౌలర్లు మ్యాచ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్‌లను త్వరగా ఔట్ చేసి గుజరాత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. రసిఖ్ సలామ్ మూడు వికెట్లతో మెరిసిపోగా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ చెరో రెండు వికెట్లు తీశారు. వాషింగ్టన్ సుందర్ ఒంటరి పోరాటంతో అజేయ అర్ధశతకం సాధించినప్పటికీ గుజరాత్ 155/8 స్కోరుకే పరిమితమైంది. చరిత్రలో నిలిచిన ఆర్‌సీబీ

156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి వెంకటేశ్ అయ్యర్ వేగవంతమైన ఆరంభాన్ని అందించాడు. అనంతరం కోహ్లీ ఇన్నింగ్స్‌ను చక్కగా నిర్మించాడు. మధ్యలో కొన్ని వికెట్లు పడినప్పటికీ టిమ్ డేవిడ్, జితేశ్ శర్మల సహకారంతో లక్ష్యాన్ని 12 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ విజయంతో ఐపీఎల్ చరిత్రలో వరుసగా టైటిల్‌ను నిలబెట్టుకున్న మూడో జట్టుగా ఆర్‌సీబీ నిలిచింది. గతంలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మాత్రమే ఈ ఘనత సాధించాయి. తొలి టైటిల్ కోసం 18 సీజన్లు ఎదురుచూసిన బెంగళూరు, ఇప్పుడు రెండేళ్లలో రెండు కప్పులు గెలిచి తన శకాన్ని కొనసాగిస్తోంది. గుజరాత్ టైటాన్స్ ఫైనల్లో ఓడిపోయినా మొత్తం సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రశంసలు అందుకుంది.

➢ మిగతా 2వ పేజిలో..

# ఘోర రోడ్డు ప్రమాదం

## ఆరుగురు అక్కడికక్కడే మృతి



**బాగేపల్లి జనసంఘర్షణ**

కర్ణాటక రాష్ట్రంలోని బాగేపల్లి ప్రాంతంలో విషాదకరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న కంటైనర్ లారీని ఆటో వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు రహదారి పక్కన నిలిపి ఉంచిన కంటైనర్ లారీని ఆటో డ్రైవర్ గమనించలేదని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. ఆటో అతివేగంగా ఉండటంతో లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరికొంతమందిని

➢ మిగతా 2వ పేజిలో..

# రైల్వేజోన్‌తో కొత్తపుంతలు



**అమరావతి జనసంఘర్షణ**

నూతన రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రాంత రవాణా రంగం సరికొత్త పుంతలు తొక్కబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జోన్ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రవాణా సౌకర్యాలు మెరుగవ్వడం వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక రంగం వేగంగా విస్తరిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఒక ప్రముఖ లాజిస్టిక్స్ హబ్‌గా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ రైల్వే జోన్ గట్టి పునాది కానుందని ఆయన వివరించారు. ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కొత్త రైల్వే జోన్‌తో రాష్ట్ర ఆర్థిక ప్రగతి మరింత వేగవంతం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

➢ మిగతా 2వ పేజిలో..

# మయన్మార్‌లో ఘోర పేలుడు

## 55 మంది మృతి.. 75 మందికి గాయాలు

**మయన్మార్ జనసంఘర్షణ:**

ఈశాన్య మయన్మార్‌లోని షాన్ రాష్ట్రం, నమ్‌కమ్ టౌన్‌షిప్ పరిధిలోని కాంగ్‌టప్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. మైనింగ్ మరియు క్వారీ పనుల కోసం పేలుడు పదార్థాలను నిల్వ ఉంచిన ఒక భవనంలో జరిగిన ఈ ప్రమాదంలో 55 మందికి పైగా మరణించగా, 70 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. చైనా సరిహద్దుకు కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం మయన్మార్ సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న తిరుగుబాటు సంస్థ 'తాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ' అధీనంలో ఉంది.

చిన్నారులతో సహా 46 మృతదేహాలు వెలికితీత..

ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు సహాయక చర్యలు ముమ్మరం చేశాయి.



ఆదివారం సాయంత్రానికి ఆరుగురు చిన్నారులతో సహా 46 మృతదేహాలను శిథిలాల నుండి వెలికితీసి అంత్యక్రియల నిమిత్తం తరలించినట్లు క్షేత్రస్థాయి

➢ మిగతా 2వ పేజిలో..

# నేడు సీఎం పర్యటన

**హైదరాబాద్ జనసంఘర్షణ**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం నాడు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో స్థానిక ప్రజల్లో భారీ ఆశలు నెలకొన్నాయి. సీఎం పర్యటన షెడ్యూల్ ప్రకారం.. ఆయన ముందుగా కేరమేరి మండలం కొలం కొఠారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేసి, లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. అనంతరం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభకు ఆయన రోడ్డు మార్గం ద్వారా చేరుకుంటారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పీ, స్థానిక ప్రజాప్రతినిధులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే సాధారణ ప్రజలు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నియోజకవర్గ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల సమస్యలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీలు ఇస్తారా? అనే చర్చ ప్రజల్లో సాగుతోంది. ముఖ్యంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, ఆసుపత్రులు, విద్యా పరమైన ప్రభుత్వ కళాశాలలు, పురాతన ఆలయాల అభివృద్ధి, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో పలు సమస్యలు అధికారుల దృష్టికి వెళ్లినా ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని కీలకమైన ఆడ , వట్టివాగు ప్రాజెక్ట్‌లకు అత్యవసర మరమ్మతులు చేయాల్సి ఉంది. అలాగే జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుతో పాటు పలు సాగునీటి స్కీములు నిధుల లేమితో నిలిచిపోగా, మరికొన్ని పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం పర్యటన అత్యంత కీలకంగా మారింది. వివిధ ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ ప్రతినిధులు సీఎం దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లేందుకు వినతిపత్రాలతో సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ యువతకు స్థానిక ఉద్యోగ అవకాశాలు, గిరిజన రైతుల పంటలకు మద్దతు ధర, గూడాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై నివేదికలు రూపొందించారు.

➢ మిగతా 2వ పేజిలో..

# ఏపీకి అరుదైన గౌరవం

**అమరావతి జనసంఘర్షణ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యా పరివర్తనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన రూ. 60,000 కోట్ల 'పీఎం-సేతు' ప్రధాన మంత్రి స్కిల్లింగ్ అండ్ ఎంప్లాయబిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా అప్‌గ్రేడ్ అయిన పథకం కింద దేశంలోనే మొట్టమొదటి వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక ఆమోదాన్ని ఏపీ సొంతం చేసుకుంది. ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం ఆర్సెలార్‌మిత్తల్ నిప్పోన్ స్టీల్ ఇండియా ఇండియా), తన విద్యా భాగస్వామి అయిన 'నామ్‌టెక్' సంస్థతో కలిసి ప్రతిపాదించిన విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్ ప్రణాళికకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ నిర్దేశక కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యూఢిల్లీలోని కౌశల్ భవన్‌లో జరిగిన

➢ మిగతా 2వ పేజిలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
01 సోమవారం, జూన్ 2026

## మయన్మార్‌లో ఘోర పేలుడు

సహాయక సిబ్బంది అంతర్జాతీయ వార్తా సంస్థలకు వెల్లడించారు. గాయపడిన సుమారు 74 మందిని చికిత్స కోసం నమ్‌కమ్ టౌన్‌షిప్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఈ పేలుడు ధాటికి ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. పేలుడు తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న వందకు పైగా నివాస గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ దుర్ఘటనపై 'తాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ' (఍టీఎల్ఏ) తమ టెలిగ్రామ్ ఛానెల్ ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ ఆర్థిక విభాగానికి చెందిన మైనింగ్, క్వారీ పనుల కోసం భవనంలో నిల్వ ఉంచిన జెలిగ్నైట్ (+వశ్రీఅస్త్రఅఠవ) పేలుడు పదార్థాలు ప్రమాదవశాత్తూ పేలడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొంది. మైనింగ్ బ్లాస్టింగ్‌లో వాడే జెలిగ్నైట్ పదార్థాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచినా లేదా సరైన పద్ధతిలో భద్రపరచకపోయినా అది అత్యంత ప్రమాదకరంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం స్థానిక అధికారులు, సహాయక బృందాలు బాధితులకు అవసరమైన వైద్య సహాయం, పునరావాస చర్యలను అందిస్తున్నారు. 2021లో మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరిగినప్పటి నుండి దేశంలోని పలు ప్రాంతాలలో ఇలాంటి జాతి తిరుగుబాటు దళాలు, సైన్యానికి మధ్య తీవ్ర ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం

## ఘోర రోడ్డు ప్రమాదం

చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల వివరాలు మరియు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరికొంతమందిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల వివరాలు మరియు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## నేడు సీఎం పర్యటన

ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉండి గిరిజన గ్రామాలకు శాపంగా మారిన గుండి, అన్నార్పల్లి, అప్పపల్లి వంతెనల నిర్మాణాలపై ఈ పర్యటనలోనే కీలక నిర్ణయాలు వెలువడాలని కోరుతున్నారు. అదేవిధంగా రెబ్బన ) వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలని అక్కడి ప్రజలు గట్టిగా ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక సీఎం పర్యటన సందర్భంగా కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పలు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు జరిగే అవకాశముందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే జిల్లా ప్రజలు మాత్రం కేవలం “హామీలు కాకుండా క్షేత్రస్థాయిలో పనులు అమలు కావాలి” అని స్పష్టం చేస్తున్నారు. సీఎం పర్యటనతో వెనుకబడిన కుమురం భీం జిల్లాకు కొత్త ఊపొచ్చి, పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందో లేదో చూడాలి.

## ఫిర్యాదుదారులకు అందుబాటులో పోలీసులు

**పనితీరు మెరుగు పర్చుకుని సాగాలి**

**టెక్నికల్ సేవల కోసం డిజిపి టెక్ టీమ్ ఏర్పాటు**

**పోలీస్ అధికారులతో డిజిపి ఆనంద్ సమీక్ష**

**హైదరాబాద్, :** ఫిర్యాదుదారుల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీజీపీ ఆనంద్ సూచించారు. సీసీటీఎన్ఎస్ వ్యవస్థ పనితీరు సరిగా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎస్పీలు, పోలీస్ కమిషనర్ల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ, పాత పద్ధతులను విడిచిపెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబీ విభాగాలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణపై ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని సూచించారు. త్వరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, ఫుడ్ అడల్ట్రేషన్ వింగ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. జూనియర్లు సీనియర్లకు గౌరవం ఇవ్వాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. టెక్నికల్ సేవల కోసం ప్రత్యేకంగా డీజీపీ టెక్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా ఎస్పీ, పోలీస్ కమిషనర్లు క్రైమ్ రివ్యూ తప్పకుండా నిర్వహించాలని, యూనిట్ హెడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని డీజీపీ ఆనంద్ ఆదేశించారు.

## బిఆర్ఎస్ నేతలవి దుర్మార్గపు ఆలోచనలు

**అందులో భాగంగానే బాల్క వ్యాఖ్యలు**

**మండిపడ్డ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్, :**
బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలని అన్నారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనల నుండి బిఆర్ఎస్ నేతలు బయటకు రావాలన్నారు.

## పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

**సిబిఎస్ఇ మూల్యంకలనంలో లోపాలు దారుణం**

**అసమర్థ వ్యవస్థలపై దేశాన్ని నిర్మించలేమన్న కెటిఆర్**

**విద్యార్థులకు అండగా పోరాడుతామని ప్రకటన**

**హైదరాబాద్, :** దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉధృతంగా పోరాడుతున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరేనా' సంస్థే ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు. నాడు గ్లోబరేనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిం చిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ది చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు ప్రక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

**వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్**

**హైదరాబాద్, :** హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్

## హైడ్రా మరో భారీ అపరేషన్

**పుప్పాలగూడ పరిధిలో ముష్కిన్ చెరువుకు విముక్తి**

**హైదరాబాద్ :** హైడ్రా మరో భారీ అపరేషన్ చేపట్టింది. కబ్జాకు గురైన చెరువును పరిరక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ–నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ముష్కిన్ చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులో.. రూ. 5,500 కోట్ల విలువైన కబ్జాలను తొలగించి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా.. చెరువు మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కబ్జా చేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ.. అభివృద్ధి మాటున కబ్జాకు ప్రయత్నించింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా.. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు, మిగతా అంతా పట్టాభూమి. అక్కడ ఎలాంటి నిర్మాణపనులు చేపట్టరాదనే నిబంధల్ని ఉల్లంఘించిన రియల్టర్లు.. పేదల పేరుతో గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. ఖాళీ చేయాలని రెండు నెలల సమయం ఇచ్చిన హైడ్రా .. హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్టను తొలగించింది.

## ఎంపి అభిషేక్ బెనర్జీపై దాడి

**కోడిగుడ్లు, చెప్పులు విసిరిన స్థానికులు**

**ఇదంతా బిజెపి పన్నాగమన్న అభిషేక్**

**కోల్‌కతా, :** మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు సోనార్‌పుర్ వెళ్లిన ఆయనపై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. అభిషేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గో బ్యాక్ అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దాడి జరుగుతున్న సమయంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా.. భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు. అనంతరం చిరిగిన చొక్కాతో ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు భాజపానే కారణమని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. తనను చంపేందుకు ప్రయత్నించారని అన్నారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ ఘటనపై న్యాయపోరాటం చేస్తానని తృణమూల్ నేత పేర్కొన్నారు.

## పాలకులే హంతకులుగా మారుతున్నారు

**అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించిన మమతా బెనర్జీ**

**కోల్‌కతా, :**
తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి జరగడంపై ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పాలకులు హంతకులుగా మారుతున్నారు. బీజేపీకి ఇది సిగ్గుచేటు' అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మండిపడ్డారు. 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితుడైన సంజు కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తానని ఇచ్చిన మాటకు అభిషేక్ బెనర్జీ కట్టుబట్టారు. సోనార్‌పూర్ వెళ్లారు.
బీజేపీ దన్నుతో కొందరు దుండగులు మా జాతీయ ప్రధాన కార్యదర్శిపై అమానుషంగా దాడి చేశారు. అయినప్పటికీ ఆయన బీజేపీ గూండాల దాడిలో నష్టపోయిన కుటుంబానికి అండగా నిలిచారు. కనికరంతో కూడిన రాజకీయాలకూ, విద్వేషంతో కూడిన రాజకీయాలకు ఉన్న తేడా ఇదే. సువేందు హయాంలో చోటుచేసుకుంటున్న బెదిరింపులు, హింస, ప్రతీకార రాజకీయాలు మరోసారి ఇవాళ బహిర్గతమయ్యాయి' అని ఆ ట్వీట్‌లో మమత పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో భాదితులను పరామర్శించేందుకు సోనార్‌పూర్ వెళ్లిన అభిషేక్‌పై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు, చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. 'దొంగ' అంటూ నినాదాలు చేస్తూ దాడికి దిగారు. ఆ సమయంలో హెల్మెట్ ధరించిన అభిషేక్‌కు భద్రతా సిబ్బంది రక్షణగా నిలిచారు. కాగా, ముందస్తు ప్రణాళిక ప్రకారమే తనపై దాడి జరిపారని, తనను చంపేందుకు ప్రయత్నించారని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. తనపై జరిగిన దాడిపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఘటన అనంతరం ఆయనను చికిత్స నిమిత్తం కోల్‌కతాలోని ఆపోలో ఆసుపత్రిలో చేరారు.

## అభిషేక్ బెనర్జీపై దాడి హేయం

**తీవ్రంగా ఖండించిన ఖర్గే, అఖిలేష్**

**న్యూఢిల్లీ, :** పశ్చిమ బెగాల్ సోనార్‌పూర్‌లో టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై శనివారం జరిగిన దాడిని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. రాజకీయ భేదాభిప్రాయాలున్నంత మాత్రాన హింసకు దిగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

❑ **వైద్యుల నిర్లక్ష్యంతో చేయి కోల్పోయిన ఏడు నెలల పసికందు**

ఖమ్మం మే 31 (జన సంఘర్షణ)

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఏడు నెలల పసికందు చేతిని కోల్పోయి వికలాంగుడిగా మారిన అత్యంత బాధాకరమైన ఘటన వెలుగుచూసింది. ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన తలపాటి సూర్యకాంత్, రేణుక దంపతులకు ఏడో నెలలోనే కవల పిల్లలు జన్మించారు. వారిలో ఒక బాలుడి ఆరోగ్యం క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం మార్చి 4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. బాలుడికి రక్తం తక్కువగా ఉందనే కారణంతో వైద్యులు రక్తం ఎక్కించడం ప్రారంభించారు. అయితే, కాన్యులా (సలైన్ సూది) గుచ్చిన చోట చేయి వాచిపోవడాన్ని గమనించిన తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా, వారేమీ పట్టించుకోకుండా అది పెద్ద సమస్య కాదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. రోజులు గడుస్తున్నా వాపు తగ్గకపోగా, బాలుడి చేయి క్రమంగా నల్లగా మారిపోయింది. దీనిపై తల్లిదండ్రులు మళ్లీ నిలదీయడంతో, ప్రైవేట్ సెంటర్‌కు వెళ్లి స్కానింగ్ తీయించుకురావాలని డాక్టర్లు బాధ్యతారాహిత్యంగా చెప్పారు. స్కానింగ్ రిపోర్టులో చేతిలోని కణజాలం పూర్తిగా దెబ్బతిన్నట్లు తేలడంతో, ఆసుపత్రి సిబ్బంది చేతులెత్తేసి హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. కుటుంబ సభ్యులు మార్చి 26న పసికందును నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరీక్షించి బాలుడి చేయి పూర్తిగా కుళ్ళిపోయిందని, ప్రాణాలు దక్కాలంటే చేతిని తొలగించక తప్పదని తేల్చి



చెప్పారు. ఈ మాటలతో కుప్పకూలిపోయిన తల్లిదండ్రులు, వేరే దారి లేక పసికందు చేయి తీసివేయడానికి అంగీకరించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల బాధ్యతారాహిత్యం మరియు నిర్లక్ష్యం వల్లే తమ పసిగుడ్డు జీవితం ఇలా బుగ్గిపాలైందని, ఆ చిన్నారిని వికలాంగుడిని చేసిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ డిమాండ్ చేస్తున్నారు.

# బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీఎల్‌ఏ-2 కార్యశాల..

❑ **నకిలీ ఓటర్ల తొలగింపునకు చిలుకూరి రమేష్ పిలుపు**

జూలూరుపాడు మే 31 (జన సంఘర్షణ)

జూలూరుపాడు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కమిటీ ఆధ్వర్యంలో (బూత్ లెవెల్ ఏజెంట్-2) కార్యశాలను ఘనంగా నిర్వహించారు. రాబోయే ఎన్నికల ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలో సమాయత్తం చేసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో బీజేపీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ హాజరై మాట్లాడారు. ఎన్నికల కమిషన్ త్వరలో చేపట్టబోయే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమం అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి



ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం, డూప్లికేట్ మరియు నకిలీ ఓటర్లను జాబితా నుండి తొలగించడం, ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పులను సరిదిద్దడం వంటి పనులను ఎన్నికల కమిషన్ పూర్తిస్థాయిలో చేపట్టబోతుందని రమేష్ వివరించారు. బీజేపీ తరఫున నియమించబడిన దీూూ-2 ఏజెంట్లు అందరూ పోలింగ్ బూత్‌ల వారీగా అధికారుల వెంట ఉండి, ఇంటింటా సర్వేలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిజమైన ఓటర్లకు న్యాయం జరిగేలా చూస్తూ, నకిలీ ఓటర్లను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భూక్య రమేష్, మాజీ మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, ఉపాధ్యక్షులు ధరావత్ బాల కిషన్, కిష్టంశెట్టి గోపాలరావు పాల్గొని మాట్లాడారు. వీరితో పాటు సోషల్ మీడియా మండల కన్వీనర్ భూక్య చరణ్, పురేటి వెంకటేశ్వర్లు, నర్వనేని కృష్ణ, పూతర్లపాటి నవీన్, పృధ్వి, పదిమల్ల నరసింహారావు తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందులో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

❑ **వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపు**

ఇల్లందు మే 31 (జన సంఘర్షణ)

మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందులోని జెకె క్రీడా మైదానంలో శనివారం భారీ అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి కోరిక మేరకు, రాష్ట్ర ఉత్తమ పి ఎల్ వి సతీష్ ఖండేల్వాల్ ఆధ్వర్యంలో 'నషా ముక్త భారత్ అభియాన్' (వ్యసన ముక్త భారత్) లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో పారా లీగల్ వాలంటీర్ జొన్నల ఉపేందర్ నాథ్, న్యాయవాది దంతాల ఆనంద్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగం వల్ల జరుగుతున్న అనర్థాలను వారు వివరించారు. పొగాకు మహమ్మారి కారణంగా ప్రపంచంలో ప్రతి 6 సెకన్లకు ఒకరు మృత్యువాత పడుతుండటం అత్యంత ఆందోళనకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో పొగాకు వాడకం వల్ల ఏటా సుమారు 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని వారు గణాంకాలతో సహా హెచ్చరించారు. పొగాకు మహమ్మారి అనేది కేవలం ఒక ఆరోగ్య సమస్య మాత్రమే కాదని, అది ఒక కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక సమస్య కూడా అని వారు పేర్కొన్నారు. వ్యసనాల వల్ల కుటుంబాలు ఎలా రోడ్డున పడుతున్నాయో వివరించారు. ఆర్థిక నష్టాన్ని వివరిస్తూ.. రోజుకు కేవలం 50 రూపాయలు గుట్కా, సిగరెట్ల కోసం ఖర్చు పెడితే, ఏడాదికి దాదాపు 18 వేల రూపాయలు వృథా అవుతాయని వారు లెక్కగట్టారు. ఆ డబ్బును దురలవాట్లకు తగలేయకుండా, పొదుపు చేసుకుంటే పిల్లల చదువులకు, కుటుంబ అత్యవసర అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని హితవు పలికారు. యువత ఇలాంటి ప్రాణాంతక వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ.. దేశ చట్టాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం, విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయించడం తీవ్రమైన నేరమని వారు స్పష్టం చేశారు. ప్రజలందరూ కేవలం చట్టాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి 'తంబాకు రహిత తెలంగాణ'ను సాధించడం కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొగాకు వద్దు - ప్రాణం ముద్దు, "పొగాకు రహిత ప్రపంచం" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. సదస్సులో పలువురు న్యాయవాదులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, యువజన సంఘాల నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ కలిసి "పొగాకు ముట్టను, ముట్టనివ్వను.. ఆరోగ్య భారతం నిర్మిస్తాను" అంటూ గట్టిగా ప్రతిజ్ఞ చేశారు.








# జాన్కంపేట్ రేపు భూముల వేలం

జానకంపేట/మే 31/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో జానకంపేట్, ఠాణాకాలాన్, శివారులోని ఆలయ భూములు అంతా కౌలు నిమిత్తం సోమవారం బహి రంగ వేలంపాట నిర్వహించినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వేణు తెలిపారు. ఠాణాకాలాన్, పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, జాన్కంపేట్ లో గ్రామ చావిడి వద్ద 12 గంటలకు బహిరంగ వేలం పాటు ఉంటుందని తెలిపారు.



# ఘనంగా ఏఐకేఎంఎస్ ఇల్లందు మండల మహాసభ..

❑ **నూతన కమిటీ ఎన్నిక**

ఇల్లందు మే 31 (జన సంఘర్షణ)

**ఇల్లందు మండల ఏఐకేఎంఎస్ మహాసభ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం మాణిక్యారంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల మహాసభ ఘనంగా నిర్వహించబడింది. సుమారు 100 మంది ప్రతినిధులు హాజరైన ఈ సభలో తొలుత అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు కూడా విచ్చేసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

**రైతు వ్యతిరేక విధానాలపై విమర్శలు**

ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. దళారుల దోపిడీ పెరిగిపోతోందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు అందడం లేదని మండిపడ్డారు. ధాన్యం, మక్కల కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు కోట్ల రూపాయల నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మహాసభ ముగింపులో ఏఐకేఎంఎస్ ఇల్లందు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పూనెం కోటయ్య, ప్రధాన కార్యదర్శిగా మూడు మాలు, ఉపాధ్యక్షులుగా నునావత్ తులిసియా, వేంపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా గుల్ల సదయ్య బాధ్యతలు స్వీకరించారు.

# కామ్రేడ్ కాసాని ఐలయ్య స్థూప ఆవిష్కరణ: నివాళులర్పించిన బత్తుల వీరయ్య

కొత్తగూడెం మే 31 (జన సంఘర్షణ)



సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, కొత్తగూడెం డివిజన్ పార్టీ ఉద్యమ నిర్మాత, ఇళ్ల స్థలాల పోరాట యోధుడు కామ్రేడ్ కాసాని ఐలయ్య స్థూప ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న పలువురు నాయకులు ఆయన విగ్రహానికి, స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బత్తుల వీరయ్య గారు, సిపిఎం కారేపల్లి మండల కార్యదర్శి కె. నరేందర్, డాక్టర్ మామిడాల సాంబశివరావు, డాక్టర్ వెంకట్రావు, కత్తి బాలకృష్ణ, గొలుసుల నరసింహారావు, ఓర్సు ఉపేందర్, చిట్లూరి సుధీర్ కుమార్, చిట్టిబాబు, కాకటి బాబు తదితరులు పాల్గొని కాసాని ఐలయ్య ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.

# కొమరారంలో అనారోగ్యంతో పాలిచ్చే ఆవు మృతి

ఇల్లందు మే 31 (జన సంఘర్షణ)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం పంచాయతీ పరిధిలోని బడితండాలో ఆదివారం ఒక దారుణమైన ఘటన చోటుచేసుకుంది. తండాకు చెందిన గుగులోత్ రాము అనే పేద రైతుకు చెందిన, పాలిచ్చే ఆవు హఠాత్తుగా అనారోగ్యానికి గురై మరణించింది. జీవనాధారంగా ఉన్న ఆవు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కొమరారం గ్రామ నాయకుడు భూక్యా సక్రాం బాధిత రైతును పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలిచ్చే ఆవును కోల్పోయి ఆర్థికంగా దెబ్బతిన్న గుగులోత్ రామును ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతు కుటుంబానికి ప్రభుత్వం పెద్ద మనసుతో సబ్సిడీ ప్రాతిపదికన అధిక పాలిచ్చే జెర్సీ ఆవులను లేదా గేదెలను అందించి అండగా నిలవాలని ఆయన కోరారు. దీంతో పాటు కొమరారం గ్రామంలో పశువైద్యాధికారి నిరంతరం అందుబాటులో లేకపోవడం వల్లే ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయని భూక్యా సక్రాం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా పశువైద్యాధికారి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని, పశువులకు సోకే రోగాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే గ్రామంలోని పశువులన్నింటికీ ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని ఆయన అధికారులను కోరారు.

# అక్రమ ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవాలి: గ్రామస్తుల డిమాండ్

రెంజల్ మండలం/బోధన్ /మే31/( జన సంఘర్షణ)



బోధన్ మండలంలోని కొప్పర్గ గ్రామంలో ప్రభుత్వ భూముల్లో నిల్వ చేసిన అక్రమ ఇసుక డంపులను వెంటనే స్వాధీనం చేసుకుని, వాటిని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వినియోగించాలని గ్రామస్తులు అధికారులను గ్రామంలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలించి డంపులు వేస్తున్నారని, అనంతరం రెంజల్ మండలం మీదుగా ఇతర ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా రవాణా చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు గ్రామాల్లో సమస్యలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. అక్రమ ఇసుక వ్యాపారంలో పాల్గొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, ఇసుక మాఫియాను అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూముల్లో ఉన్న అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసి పేదల గృహ నిర్మాణ అవసరాలకు వినియోగించాలని అధికారులను కోరారు.

# వర్ని: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రుద్రూర్ ఉమ్మడి మండలాల/మే 31/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల్ కేంద్రంలో శనివారం సాయంత్రం సిమెంట్ ట్రాక్టర్ బోల్తా పడి వర్ని మండల్ కోటయ్య క్యాంపునకు చెందిన భూమేష్ మృతి చెందాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన ఆదివారం మరణించినట్టు పోలీసులు తెలిపారు. నిర్మాణం పనుల వద్ద తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకోన స్థానికులు కోరుతున్నారు.

జన సంఘర్షణ
సోమవారం
01 జూన్ 2026

# మినీ చెత్త డంపింగ్ యార్డ్‌ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

- దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు.
- జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు,మే 31,(జన సంఘర్షణ):

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమన్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది. దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బంది కరవయ్యారు. ఎన్టీఆర్ నగర్ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136, 143 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. దీనికి తోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారులపైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో



వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. జిహెచ్ అధికారులు ప్రజల గోడును ఆలకించి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# ఇల్లందులో దళిత యువకుడిపై హత్యాప్రయత్నం

- కర్రలతో విచక్షణారహితంగా దాడి
- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

ఇల్లందు మే 31 (జన సంఘర్షణ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ఇల్లందులపాడు ఎస్సీ కాలనీకి చెందిన చింతలచెరువు సింహాద్రి అలియాస్ సుమంత్ (23) అనే దళిత యువకుడిపై శనివారం రాత్రి కొంతమంది వ్యక్తులు గుంపుగా చేరి హత్యాప్రయత్నానికి ఒడిగట్టారు. చికెన్ పకోడీ వ్యాపారం చేసుకుంటూ జీవించే సదరు యువకుడిని టార్గెట్ చేస్తూ, పక్కా ప్రణాళికతో వెంబడించి ఈ దారుణానికి పాల్పడ్డారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో సింహాద్రి స్థానిక చెరువు కట్ట వద్ద ఫోటోలు దిగుతుండగా, మూడు బైకులపై వచ్చిన మనీ, మనీష్, అమ్ములు, అక్షిత్, మురళి కార్తీక్ యాదవ్, నాని, నరేష్ అనే వ్యక్తులు అతడిని చూసి తీవ్ర పదజాలంతో దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగారు. ఆ తర్వాత రాత్రి 8 గంటల సమయంలో బాధితుడు జగదంబ సెంటర్ వైపు వెళు తుండగా, దాదాపు ఏడు బైకులపై వెంబడించి వచ్చిన సదరు నిందితులు మరో ముగ్గురితో కలిసి సింహాద్రిని






అడ్డగించారు. తాను నిరుపేద ఎస్సీ (మాదిగ) వర్గానికి చెందినవాడినని తెలిసి కూడా, ఉద్దేశపూర్వకంగా చుట్టుముట్టి కిందపడేసి బూటు కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులతో కొడుతూ, వెంట తెచ్చుకున్న కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ గుంపు దాడిలో యువకుడి కుడి మోకాలి చిప్పకు, చేతి బొటనవేలికి, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్న సింహాద్రిని గమనించిన బంధువు నాగేశ్వరావు, స్థానికులు వెంటనే స్పందించి నిందితుల బారి నుండి రక్షించారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించారు. అనంతరం బాధితుడు పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తూ.. అకారణంగా తనపై దాడి చేసి, చంపాలని ప్రయత్నించిన మనీ, మనీష్, అమ్ములు, అక్షిత్, మురళి కార్తీక్ యాదవ్, నాని, నరేష్ సహా మిగిలిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు.

# అజిత్ ఇంటికి కలిసి వెళ్లిన విజయ్, త్రిష

తమిళనాడు/మే31/(జన సంఘర్షణ)

అజిత్ కుమార్ తల్లి మరణించిన విషయం తెలిసిందే. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, నటి త్రిష కలిసి వెళ్లారు.
తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖులైన విజయ్, త్రిష, గురించి గత కొంతకాలంగా పలు ఊహాగానాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే వాటిపై సంబంధిత వ్యక్తులు ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఓ ఘటన మరోసారి వారిద్దరినీ వార్తల్లో నిలిచేలా చేసింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ తల్లి మోహిని మణి రీసెంట్‌గా కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ విషాద సమయంలో అజిత్ కుటుంబాన్ని పరామర్శించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రముఖ నటి త్రిష కూడా ఆయనతో కలిసి వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షించింది.



అజిత్, నివాసానికి చేరుకున్న విజయ్, త్రిషలు మోహిని మణి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం మాతృవియోగంతో బాధపడుతున్న అజిత్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. క్లిష్ట సమయంలో అండగా నిలవడం పట్ల పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. అయితే విజయ్, త్రిష ఒకే వాహనంలో అజిత్ ఇంటికి రావడం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు వైరల్ అవుతుండటంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఇది సన్నిహిత స్నేహానికి నిదర్శనమని పేర్కొంటుండగా, మరికొందరు గతంలో వచ్చిన ఊహాగానాలను మళ్లీ ప్రస్తావిస్తున్నారు.

**సీఎం అయ్యాక.......**

విజయ్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత త్రిషతో కలిసి బహిరంగంగా కనిపించిన సందర్భాలు చాలా తక్కువగా ఉండటంతో ఈ పరిణామం మరింత ఆసక్తికరంగా మారింది. అయితే వారి వ్యక్తిగత సంబంధాల గురించి వస్తున్న ప్రచారాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం గమనార్హం. అజిత్ కుటుంబానికి సానుభూతి తెలిపేందుకు వెళ్లిన విజయ్, త్రిషల వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతుండగా, ఈ ఘటన కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి... ఏడుగురు పోలీసుల అదుపులో



బాన్స్వాడ ప్రతినిధి/మే31/(జన సంఘర్షణ)

ముఖ్యంగా వర్ని మండల్ జలాల్పూర్ పెద్దగుట్ట వర్మికి చెందిన కొందరు పేకటరాయులు విచ్చలవిడిగా రోజుకు లక్షల్లో వసూళ్లపర్వం జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో కొయ్య గుట్ట తండా శివారులోని 10 నంబర్ కెనాల్ పక్కన షేక్ ఇబ్రహీం నివాసం రాజారాం దుబ్బ తడుకోల్ గ్రామం బాన్సువాడ మండలం. ఇస్మాయిల్ నివాసం రాజారామ్ దుబ్బ తాడుకుల్ గ్రామం బాన్సువాడ మండలం టకోజీ శివకుమార్ నివాసం రాజారామ్ దుబ్బ తడుకో గ్రామం బాన్సువాడ మండలం. షేక్ ఖాజా మొయినుద్దీన్ నివాసం రాజారామ్ దుబ్బ తాడుకుల్ గ్రామం బాన్సువాడ మండలం.. షేక్ రఫీ నివాసం రాజారం దుబ్బ తడుకోల్ గ్రామం బాన్సువాడ మండలం.. సయ్యద్ సద్దాం నివాసం రాజారం దుబ్బ తాడ్పోల్ గ్రామం బాన్సువాడ మండలం.. వసీం అక్రమ్ నివాసం రాజారం దుబ్బ తడుకుల్ గ్రామం బాన్సువాడ మండలం అను వ్యక్తులు కలిసి డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 18020 రూపాయలు,, నాలుగు మోటర్ సైకిల్లు, ఏడు సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు

# పాల్వంచలో పడకేసిన పారిశుధ్యం

- కలెక్టర్ స్పందించాలంటూ బుడగం నాగేశ్వరరావు డిమాండ్

పాల్వంచ మే 31 (జన సంఘర్షణ)







పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం శ్రీ చైతన్య స్కూల్ సమీపంలో పారిశుధ్యం పూర్తిగా పడకేసిందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని సామాజిక కార్యకర్త బుడగం నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి వర్షానికి సైడ్ కాల్వలు పూర్తిగా పూడిపోయి, వరద నీరు రోడ్లపైకి చేరి చెరువులను తలపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుడగం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాల్వల్లో మురుగు నీరు రోజుల తరబడి నిల్వ ఉండిపోవడం వల్ల తీవ్రమైన కంపు వాసన వస్తోందని, దీనివల్ల స్థానికులు ఇళ్లలో ఉండే పరిస్థితి లేదన్నారు. దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులకు లంచాలు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ, ప్రజల సమస్యలను పరిష్కరించడంపై లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ దారుణ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని బుడగం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన మున్సిపల్ సిబ్బందితో సైడ్ కాల్వల్లోని పూడికను తీయించి, మురుగు నీరు సజావుగా సాగిపోయేలా చూడాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మలప్పురం పేలుడు పదార్థాల కేసు.. మూడు రాష్ట్రాల్లోని 19 చోట్ల ఏకకాలంలో ఎన్ఐఏ సోదాలు!

కేరళ, తమిళనాడు, కర్ణాటక/మే31/(జన సంఘర్షణ)




జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో ముమ్మర సోదాలు నిర్వహించింది.జాతీయ దర్యాప్తు సంస్థ (చీ×ూా) శనివారం కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో ముమ్మర సోదాలు నిర్వహించింది. కేరళలోని మలప్పురం జిల్లాలో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు పట్టుబడిన కేసు దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు జరిగాయి.

**19 చోట్ల సోదాలు......**

కేసు (=జ-01/2026/చీ×ూా/ఖూజ) దర్యాప్తును వేగవంతం చేసిన ఎన్ఐఏ అధికారులు.. నిందితులతో పాటు పేలుడు పదార్థాల డీలర్లు, తయారీదారుల ఇళ్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ముగ్గురు దక్షిణాది రాష్ట్రాల్లోని మొత్తం 19 ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

**కీలక ఆధారాలు, జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం........**

ఈ రోజు జరిగిన విస్తృత సోదాల్లో భారీగా పేలుడు పదార్థాలతో పాటు కీలక ఆధారాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిల్లో జిలెటిన్ స్టిక్స్, పలు డిజిటల్ పరికరాలు, కీలక పత్రాలు, ఇతర అనుమానాస్పద వస్తువులు ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల్లోని డేటాను, పత్రాలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

**ఆరుగురు నిందితుల అరెస్టు........**

ఈఏడాది ఫిబ్రవరిలో అక్రమంగా తరలిస్తున్న భారీ పరిమాణంలో పేలుడు పదార్థాలను కేరళ పోలీసులు పట్టుకున్నారు. దీని వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు గుర్తించడంతో రంగంలోకి దిగిన ఎన్ఐఏ.. ఇప్పటివరకు ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసింది. ఇంత భారీ స్థాయిలో పేలుడు పదార్థాలను అక్రమంగా సేకరించడం వెనుక తీవ్రమైన జాతీయ భద్రతాపరమైన ముప్పు , దాగి ఉందనే కోణంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ పేలుడు పదార్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు? దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? అనే కోణంలో ఎన్ఐఏ తదుపరి విచారణను వేగవంతం చేసింది.మలప్పురం పేలుడు పదార్థాల కేసు.. మూడు రాష్ట్రాల్లోని 19 చోట్ల ఏకకాలంలో ఎన్?ఐఏ సోదాలు!

# భూ తగాదాలు.. వ్యక్తి హత్య.. ఇద్దరి అరెస్ట్

కామారెడ్డి/మే 31/(జన సంఘర్షణ)

కామారెడ్డి జిల్లా లింగం పూర్ గ్రామానికి చెందిన రాజు రెడ్డి హత్య కేసులో భూ



తగడాలే కారణమని పోలీసులు వెల్లడించారు. మంచాల ఎల్లయ్య అతని కుమారుడు పనీత్ కుమార్ కలిసి రాజు రెడ్డి ని హత్య చేసి మృతుదేహాన్ని గ్రామ శివారులో బావిలో పాతిపెట్టినట్టు దర్యాప్తులో తెలియదు అన్నాడు . పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలిమించు మన్నారు ఈ కేసు ను చేదించిన పోలీసులు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

## నో టొబాకో డే సందర్భంగా అవగాహన ర్యాలీ

బాన్సువాడ ప్రతినిధి/మే 31/(జన సంఘర్షణ)



ప్రపంచ నో టొబాకో డే సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి జిల్లా ,కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**భారీ ర్యాలీ.....**

కార్యక్రమంలో భాగంగా జిల్లాకు చెందిన దంత వైద్యులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా నుంచి ప్రారంభమై మున్సిపల్ కార్యాలయం మీదుగా తిరిగి నిజాంసాగర్ చౌరస్తాకు చేరుకుంది. అనంతరం సిగరెట్ దిష్టిబొమ్మను దహనం చేసి కార్యక్రమాన్ని ముగించారు.

**దురలవాట్ల బారినపడొద్దు.....**

ఈసందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జీవన్ మాట్లాడుతూ.. పొగాకు, గుట్కా, సిగరెట్ వంటి దురలవాట్ల బారిన పడి యువత తమ జీవితాలను అర్ధాంతరంగా ముగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అలవాట్ల కారణంగా ప్రజలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నారని.. ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, రాష్ట్ర బాధ్యులు డాక్టర్ సాజిద్, కామారెడ్డి జిల్లా కోశాధికారి డాక్టర్ కవిత, వినోద్, ప్రవీణ్, డాక్టర్ నాగరాజ్, పలువురు దంత వైద్యులు పాల్గొన్నారు.

## ఎ.ఐ.ఎ.వై.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ దంపతులకు సిల్వర్ జూబ్లీ వివాహ శుభాకాంక్షలు

◆ తెలిపిన కర్క నాగరాజు.



హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 31, (జన సంఘర్షణ):

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ దంపతుల 25 ఇయర్స్ సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు జూబ్లిహిల్స్ పెద్దమ్మగుడిలో జరిగిన కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో వారిరువురికి శాలువాతో సత్కరించి గౌతమబుద్ధుడు మరియు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఫోటో ప్రతిమను వారికి ఇచ్చి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాపన్ పల్లి ప్రమోద్ కుమార్,ప్రభుదాస్, అప్పలరాజు, గ్రేటర్ ఉపాధ్యక్షుడు శాతిరి వినయ్ కుమార్, ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కన్నకొడుకు ఎదుటే తండ్రి మృతి


కామారెడ్డి/మే 31/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా జుక్కల్ సెగ్మెంట్ పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి దుర్గయ్య తన కొడుకు దుర్గేష్ కళ్లముందే మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లా నిజాంపేటకు చెందిన దుర్గేశ్, తండ్రి దుర్గయ్యతో కలిసి బైక్పై బాన్సువాడ వెళ్తుండగా లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో దుర్గయ్య అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన దుర్గేష్ను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూ తగాదాలు.. వ్యక్తి హత్య.. ఇద్దరి అరెస్ట్


కామారెడ్డి/మే 31/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా లింగం పూర్ గ్రామానికి చెందిన రాజు రెడ్డి హత్య కేసులో భూ తగదాలే కారణమని పోలీసులు వెల్లడించారు. మంచాల ఎల్లయ్య అతని కుమారుడు పనీత్ కుమార్ కలిసి రాజు రెడ్డి ని హత్య చేసి మృతుదేహాన్ని గ్రామ శివారులో బావిలో పాతిపెట్టినట్టు దర్యాప్తులో తెలియదు అన్నాడు . పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలిమించు మన్నారు ఈ కేసు ను చేదించిన పోలీసులు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

## తాజ్ మహల్ సందర్శించిన టిఫనీ ట్రంప్

అమెరికా/మే 31/(జన సంఘర్షణ)



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ ట్రంప్, తన భర్త మైఖేల్ బౌలోస్తో కలిసి శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. ఎనిమిదేళ్ల తర్వాత భారత్లో పర్యటిస్తున్న ఆమె, శనివారం ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించారు. ఆదివారం ఆగ్రాలోని తాజ్ మహల్ అందాలను తిలకించి, అక్కడి చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం ఆమె జైసల్మేర్కు బయలుదేరి వెళ్లారు. టిఫనీ ట్రంప్ తన భారత పర్యటనను 'అద్భుతంగా, చిరస్మరణీయంగా' అభివర్ణించారు. ఇది ఆమె రెండో భారత పర్యటన.

## అభిషేక్ బెనర్జీకి చికిత్స వద్దంటూ ఒత్తిళ్లు : మమతా బెనర్జీ ఆరోపణ

పశ్చిమబెంగాల్/మే 31/(జన సంఘర్షణ)

వైద్యులు కూడా ఈ పరిస్థితిపై విచారం వ్యక్తం చేశారని, చివరకు సెలైన్ సహాయం అందించి, కుటుంబ వైద్యుల సలహాతో అభిషేక్ బెనర్జీని ఇంటికి పంపించినట్లు మమతా బెనర్జీ చెప్పుకొచ్చారు.

**ఐసీయూలో చికిత్స....**

అభిషేక్ బెనర్జీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వైద్యుల సూచన మేరకు రాత్రి 8:15 గంటలకు ఆయనను ఐసీయూలో చేర్చినట్లు మమతా బెనర్జీ తెలిపారు. ఇదిలా ఉండగా.. టీఎంసీ రాజ్యసభ సభ్యుడు డెరెక్ ఓ'బ్రియన్ ఆసుపత్రి జారీ చేసిన లేఖను ఈ సందర్భంగా మీడియా సమావేశంలో చదివి వినిపించారు. మే 30 తేదీతో ఉన్న ఆ లేఖ ప్రకారం.. అభిషేక్ బెనర్జీ రాత్రి 8:05 గంటలకు ఆసుపత్రికి చేరుకుని, రాత్రి 11 గంటలకు అక్కడి నుంచి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో ఆయనను ఇంటెన్సివ్ థెరపీ యూనిట్ (ఐటీయూ)లో ఉంచి అవసరమైన సహాయక చికిత్స అందించినట్లు లేఖలో వివరించారు. బెదిరింపు కాల్స్ వస్తున్నాయని....తదుపరి మాట్లాడుతూ.. ఆసుపత్రి నిర్వాహకుడు తన వద్దకు వచ్చి పోలీసుల నుంచి, వివిధ వర్గాల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారని మమతా బెనర్జీ ఆరోపించారు. అభిషేక్ బెనర్జీని ఆసుపత్రిలో చేర్చాలని వైద్యులు సూచించినప్పటికీ, ఆయనకు చికిత్స అందించవద్దని కొందరు బీజేపీ నేతలు ఒత్తిడి తెచ్చినట్లు నిర్వాహకుడు చెప్పారని వాపోయారు.

**ఇకపై ఇంటి వద్దే వైద్యం.......**

వైద్యులు కూడా ఈ పరిస్థితిపై విచారం వ్యక్తం చేశారని, చివరకు సెలైన్ సహాయం అందించి, కుటుంబ వైద్యుల



సలహాతో అభిషేక్ బెనర్జీని ఇంటికి పంపించినట్లు మమతా బెనర్జీ చెప్పుకొచ్చారు. ఇకపై ఆయనకు ఇంటి వద్దే చికిత్స అందించేందుకు కుటుంబ వైద్యుడు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. అయితే, మమతా బెనర్జీ చేసిన ఆరోపణలపై బీజేపీ, ప్రభుత్వ వర్గాల నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు

## భద్రాద్రిలో వైభవంగా గోదావరి హారతి

భద్రాచలం మే 31 (జన సంఘర్షణ)

దివ్య క్షేత్రమైన భద్రాచలంలో అధిక జ్యేష్ఠ మాస పౌర్ణమి ఆదివారం నాడు పుణ్య గోదావరి నదీ హారతి కార్యక్రమం భక్తుల ఆనందోత్సాహాల మధ్య, పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ఈ పుణ్యభూమిలో, గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన ఈ విశేష వేడుకలో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వర్ఘుల రవికుమార్ పాల్గొన్నారు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తుల సహాయ సహకారాలతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఈ గోదావరి హారతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఇక్కడికి వచ్చే భక్తులు నదీహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలిస్తోంది. పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్ఠ పౌర్ణమి నాడు జరిగిన ఈ వేడుకలో పురోహితులు ముందుగా భక్తులకు గోదావరి హారతి విశేషాలను, దాని విశిష్టతను వివరించారు. అనంతరం గణపతి పూజ నిర్వహించి, 'జైశ్రీరామ్' అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవాన్ని కన్నులపండువగా జరిపారు. భక్తులు సమర్పించిన పూజా ద్రవ్యాలతో శ్రీరామునికి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన పూజలు శాస్త్రోక్తంగా చేశారు.

పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పఠిస్తుండగా, భక్తులందరూ ఏకకంఠంతో "ఓం శ్రీ రామాయ నమః" అంటూ 108 సార్లు భజన చేశారు. ఆ తర్వాత స్వామివారికి ఎంతో భక్తిశ్రద్ధలతో ముందుగా సీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు హారతి ఇచ్చారు. అనంతరం గోదావరి నదికి 21 సార్లు ప్రత్యేక హారతిని సమర్పించారు. లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో పాటు గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ పిలుపునిచ్చారు. హారతి కార్యక్రమం పూర్తయిన తర్వాత పురోహితులు శాంతి



మంత్ర పఠనం చేశారు. అనంతరం 'రామాచారి అండ్ సన్స్' ఆధ్వర్యంలో సమర్పించిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కావలసిన పూజా ద్రవ్యాలను భద్రాచలం రెడీమేడ్ షాప్ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ దివ్య వేడుకలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, రామాచార్యులు, కారంబరి కృష్ణ శర్మ, తేజ శర్మ, సాయిలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ అక్రమంగా అరెస్ట్‌కు నిరసనగా భారీ ఎత్తున ధర్నా, రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం

◆ పాల్గొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు పొట్లా నరేందర్, రాజు యమలవలస.

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 31, (జన సంఘర్షణ):

బాల్క సుమన్ అక్రమంగా అరెస్ట్ చేసినందుకు నిరసనగా ఆదివారం రోజు శేరిలింగంపల్లి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు పొట్లా నరేందర్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్వి ఇన్‌చార్జ్ రాజు యమలవలస, కూకట్‌పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులు అక్షయ్ పటేల్ ,గిరీష్, సూర్య పాల్గొన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ నుంచి సాయి కలిసి ఈ నిరసన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీ ఎత్తున ధర్నా, రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం నిర్వహించి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అక్రమ అరెస్టులు, కేసులతో ప్రజాస్వామ్య గొంతుకలను అణచివేయలేరు. ప్రజల హక్కులు, విద్యార్థుల సమస్యలపై బిఆర్ఎస్వి




పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## పొతంగల్ మంజీరా నదిలో ఇద్దరు గల్లంతు

◆ ఒకరి మృతదేహం లభ్యం... మరికొరికోసం గాలింపు చర్యలు

పొతంగల్ /మే31/( జన సంఘర్షణ)







మంజీరా నదిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలు, నదిలో వేసుకున్న ఇసుక డంపుల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయి. 2021 లో చెట్లూరు గ్రామానికి చెందిన తల్లితో పాటు ముగ్గురు పిల్లలు బీర్కూర్ చివర్లో ఇసుక మాఫియా తవ్విన గోతుల పడి జల సమాధి అయ్యారు. రెండేళ్ల క్రితం బీర్కూర్ బ్రిడ్జి వద్ద ఇద్దరు యువకులు పండరి, టిల్లు గోతుల పడి మృతి చెందారు. తాజాగా పొతంగల్లో ఆదివారం గొర్లకు నీటిని తాగించడానికి బావబామ్మర్ది తో తన కుమారుడితో కలిసి మంజీరా నదిలోకి వెళ్లగా ప్రమాదవశాత్తు బావ బామ్మర్ది నీటిలో మునిగి మృతి చెందారు. కన్న కొడుకు ముందే తండ్రి నీటిలో మునిగిపోతుంటే నిస్సా స్థితిలో ఉన్నాడే తప్ప ఏమి చేయలేని పరిస్థితి అక్కడ నెలకొంది ఈ ఘటన ఆదివారం ఉదయం నిజామాబాద్ జిల్లా పొత్తంగల్ లో చేసుకుంది. వివరాలు వెళితే. కురుమ గంగోండ, ఆయన బావ బోర్లం గంగొండ, కురుమ గంగోండ్ కుమారుడు సంతోష్ తో కలిసి మంజీరా నదిలో గొర్లలు తీసుకొని నీటిని తాగించడానికి వెళ్లారు ప్రమాదవశాత్తు కురుమ గంగ నీటిలో మునిగిపోతుంటే బావ బోర్లా గంగోడ రక్షించడానికి వెళ్లి ఆయన కూడా నీటిలో మునిగిపోయారు. గట్టుమీద కురుమ గంగొండ ఐదేళ్ల బాలుడు సంతోష్ కళ్ళముందే తండ్రి, మేనమామ నదిలో గల్లంతు కావడం పట్ల వెంటనే చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో మంజీరా నదిలో గాలింపు చర్యలు చేపట్టగా ఒకరి మృతదేహం లభ్యం కాగా, మరొకరు కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన పట్ల పోతంగల్లో విషాదఛాయలు అమ్ముకున్నాయి. బామ్మర్ది కుర్మా గంగోడ ను చూడడానికి రెంజల్ మండలం బోర్లం గ్రామానికి చెందిన గంగొండ రెండు రోజుల క్రితం రెండు రోజుల క్రితం పొతంగల్ కు వచ్చి బావతో కలిసి మంజీరా నదిలో గొర్లకు నీళ్లు తాగించడానికి వెళ్లి బావబామ్మర్దులు కనిపించని లోకానికి వెళ్లిపోవడంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోతంగల్ మండలం పరిధిలోని మంజీరా నదిలో కుర్మా గంగొండ తండ్రి లింగోండ అనే వ్యక్తి తన గొర్రెలను తీసుకొని తన కొడుకు కుర్మ సంతోష్, చిక్కాల గంగారం బోర్గాం గ్రామం రెంజల్ మండలం ఇద్దరు కలిసి ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గొర్రెలను కడగడానికి మంజీర నదిలోకి వెళ్లారు. ప్రమాదవశాత్తు గంగారం(50) అనే వ్యక్తి కాలుజారి నదిలో పడగా గంగోండ(43) అనే వ్యక్తి కాపాడడానికి వెళ్లి గంగోశీడ అనే వ్యక్తి చిక్కాల గంగారం ఇద్దరు నీటిలో మునిగి చనిపోయారని కోటగిరి ఎస్సై తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ ఐక్యవేదిక, బీసీ కులాల బీసీ సంఘాలను అందరినీ ఏకం చేయాలి

- అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.



హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 31 (జన సంఘర్షణ) :
బీసీ కులాల ముఖ్య నాయకులను కలిసే క్రమంలో ఆదివారం రోజు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకుడు శ్రీశైలం నాయి బ్రాహ్మణ ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణను కలిసి భవిష్య ప్రణాళిక గురించి చర్చించడం జరిగింది. బీసీ ఐక్యవేదికలో ఉపాధ్యక్ష పదవి తీసుకొని నన్ను వెన్నుదన్నుగా ఉంటూ బీసి కుల సంఘాలను బీసీలను ఏకం చేసి బలోపేతం చేద్దామని శ్రీశైలం ను కోరడం జరిగింది. ఈ చర్చలో శ్రీశైలం నాయి బ్రాహ్మణ ఒప్పుకొని భవిష్యత్తులో మీ వెంట ఉండి బీసీలకు సేవ చేస్తానని చెప్పడం జరిగింది .బీసీ కుల పెద్దలను మరియు ముందు భాగంలో ఉండి సామాజిక న్యాయం కోసం ఉద్యమం చేసే ప్రతి ఒక్కరికి కలవడానికి బేరి రామచంద్ర యాదవ్ ప్రయత్నించడం సంతోషం. ముఖ్యంగా బీసీ ఐక్యవేదిక సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ని బీసీ కులాలలో ఉన్న 132 కులాల్లో ఇప్పుడు కొన్ని కులాలను కలవడం జరిగింది. వీలైనంత మటుకు ఎక్కువ సంఘాల పెద్దలను కలుద్దామని కోరడం జరిగింది యాదవ సంఘం ముదిరాజ్ సంఘం విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలను ఇంతకుముందు కలిసి సహకారం కోరడం జరిగింది అందరూ కూడా ఒప్పుకొని బీసీ ఐక్యవేదిక బలోపేతం చేద్దామని అందరికీ న్యాయం చేద్దామని సామాజిక న్యాయం ఉచిత విద్య ఉచిత వైద్యం అన్నింట ఆర్థిక సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాడుదాం అని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ ముఖ్య నాయకుడు శ్రీశైలం ను బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణని బీసీ ఐక్య వేదిక కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీశైలం నాయి బ్రాహ్మణ ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణ, అరుణ్ కుమార్ యాదవ్ గౌరెల్లి పాల్గొని భవిష్య ప్రణాళికను చర్చించడం జరిగింది.

# గత వారం రోజులుగా తెలంగాణలో ఐకేపీ ఓఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, నిరవధిక సమ్మె

రుద్రూర్: మే 31( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం వోల్ మజ్జపు తెలిపిన బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు హరికృష్ణ. కటికే రాజు. వచ్చేనెల కోటగిరి మండలానికి మంత్రి సీతక్క వస్తుంది డిమాండ్స్ తీరని వెడల కచ్చితంగా అడ్డుకుంటామని బిజెపి నాయకులు తెలిపారు

1) వోల్ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి.
2) వోల్ లకు సాధారణ ఛ ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల
3) సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హృదయ పాలసీ వర్తింపజేయాలి
4) ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పించాలి.
5) అర్హులైన వోల్ లకు సీసీ లుగా పదోన్నతి కల్పించాలి
6) 58 జి .ఓ ను సవరించాలి

ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలి. వీరి చిన్న చిన్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ఈరోజు రుద్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ అధ్యక్షతన ఇందూరు జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆదేశాల మేరకు ఐకేపీ ఓఎస్ చేస్తున్న సమ్మెకు బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది, మంత్రి సీతక్క 2023 లో వోల్ కోసం అసెంబ్లీలో మాట్లాడిన సీతక్క ఇప్పుడు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉండి కూడా వోల్ పట్ల పక్షపాతం చూపడం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి డిమాండ్లను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని రుద్రూర్ మండల బిజెపి కమిటీ తరుపున రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాము. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కటిక రామరాజు, ప్రధాన కార్యదర్శి వడ్ల సాయినాథ్ మండల ఉపాధ్యక్షులు బేగరి వినోద్ కుమార్,రేపల్లి సాయిప్రసాద్,యువ మోర్చా అధ్యక్షులు కుమ్మరి గణేష్,కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్ మరియు కేవీడీ సాయిలు, మండల సీనియర్ నాయకులు వరప్రసాద్ , కళ్యాణి, నాగారం చిన్న సాయిలు, ధర్మవరశివెంకటేష్, ఈశ్వర్, నితిన్, నారోజు శ్రీనివాస్, దామోజీ నవీన్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తప్పని బండ బాదుడు

- ముక్కు పిండి అదనపు వసూళ్లు
- 8 కిలోమీటర్ల వరకు గ్యాస్ ట్రాన్స్పోర్ట్ లేదు
- ముక్కు వెండి 32 రూపాయలు వసూలు చేస్తున్నారు






వర్ని :మే 31( జన సంఘర్షణ )
నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రం భారత్ గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో సిబ్బంది. నిర్ణత ధర కంటే అదనంగా రూ. 30 నుంచి రూ. 50 వరకు వసూలు చేస్తున్నట్టు. ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఒక్క సిలిండర్ ఇంకా 32 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని ఎనిమిది కిలోమీటర్ల వరకు ట్రాన్స్పోర్ట్ చార్జి లేదు అంటున్న ప్రజలు. రోడ్డు పనుల వల్ల ధర్నా చేయలేక పోతున్నాము. అతి త్వరలోనే అధికంగా డబ్బులు ఎందుకు తీసుకుంటున్నారు తెలుపాలి. లేనిచో గ్యాస్ గోదాం వద్ద రోడ్డుపైన ధర్నా చేయాల్సి వస్తుంది. రుద్రూర్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భారత్ గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుంచి ముక్కు పిండి అదనపు వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం లేదా ఆయిల్ కంపెనీలు అసలు ధరలకే సిలిండర్ ఏజెంట్లకు చేరుతోంది. అయితే, రవాణా, హమాలి, మెట్లెకింపు లేదా నిర్వాహణ ఖర్చుల పేరుతో డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు డిమాండ్ చేస్తున్నారు అధికారులు స్పందించి భారత్ గ్యాస్ నిర్వాహకులపై, డెలివరీ బాయ్స్ పై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# శిశువిహార్కు ఏసీనివితరణ అందించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్




చిత్తూరు మే 31( జన సంఘర్షణ)
చిత్తూరు కలెక్టరేట్ వద్దనున్న శిశు విహార్ చిన్నపిల్లల సంరక్షణ కేంద్రానికి వేసవిని దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఏసీ వితరణగా అందించారు. ఆదివారం జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఏసీని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిశు విహార్‌ను పరిశీలించి పిల్లల సంరక్షణ, ఇతర అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, శిశు విహార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై వెళ్తున్న దంపతులపై దుండగుల దాడి.. భా మృతి



సంగారెడ్డి జిల్లా/మే31/( జన సంఘర్షణ)
సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం శివారులో దారుణం చోటు చేసుకుంది. బైక్ పై వెళ్తున్న భార్యభర్తలపై దుండగుల దాడి చేశారు. భర్త అనిల్ పై కత్తితో దాడి చేసి.. ఆయన భా మీనను గొంతుకోసి దారుణంగా హత్య చేశారు. అనిల్ కు గాయాలు కాగా.. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్తి గొడవల, పాత కక్షలు వల్ల ఈ ఘటన జరిగి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముకుందాపురంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి

- ఆరుగురు అరెస్ట్, రూ.48 వేలు స్వాధీనం




ఇల్లందు మే 31 (జన సంఘర్షణ)
ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఒక పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు అకస్మాత్తుగా మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 48,920 నగదుతో పాటు 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, సబ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, సుమంత్, రామారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నవీపేట పరిధిలో ఓవర్ స్పీడ్.. మహిళ స్పాట్ డెడ్

నవీపేట్: మే 31(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నాగపూర్ మూలమలుపు వద్ద ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న మహిళ తీవ్ర గాయాలతో ఘటన స్థలంలోనే మృతి చెందింది బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి అతన్ని నిజామాబాద్ ఆసుపత్రికి పంపారు.

## ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో చికిత్స పొందుతూ యువకుడు మృతి

రుద్రూర్ : మే 31( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం చివర్ నగర్ కాలనీ. వద్ద మే. తేదీ. 30. సుమారు ఐదు గంటల ప్రాంతంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. రుద్రూర్ లో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో గాయలైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వర్ని మండలం కోటయ్య క్యాంపుకు చెందిన భూమేష్ (28) రుద్రూర్ మండల కేంద్రంలో శనివారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం అనంతరం అతడిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భూమేష్ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి విగ్రహాన్ని అందజేసిన అడప నవీన్



రుద్రూర్: మే 31( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణంలో భాగంగా రుద్రూర్ గ్రామానికి చెందిన విగ్రహ దాత అడప నవీన్ సుమారు లక్ష రూపాయల విలువ చేసే పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు అడప నవీన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బోయకొండపై అలరించిన చండీ హోమం



చౌడేపల్లి మే 31 ( జన సంఘర్షణ)
బోయకొండ గంగమ్మ ఆలయంలో చండీ హోమాన్ని సాంప్రదాయ పదంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున చండీ హోమాన్ని ఆలయంలో నిర్వహిస్తున్నారు. మండపంలో వేద పండితుల సమక్షంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు గణపతి పూజతో ప్రారంభమై పూర్ణాహుతితో హోమం ముగిసింది. ఈ సందర్భంగా ఆలయం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఆదివారం కావడంతో భక్తుల రద్దీ ఆలయంలో కనిపించింది. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# కాలువల్లో పూడిక తొలగింపు

:- నగర మేయర్ మహంకాళి స్వామి



రామగుండం, మే 30 - కాలువల్లో యుద్ధ ప్రాతిపదికన పూడిక తొలగించి వరద ముప్పు నివారిశీచడానికి చర్యలు తీసుకుంటున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం ఒకటవ డివిజన్ లో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య,అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ జె.అరుణ శ్రీ తో కలిసి ఆయన పర్యటించారు.ఈ సంధర్భంగా స్థానిక నాయకులు మడిపెల్లి మల్లేష్ వారికి స్వాగతం పలికి కాలనీ సమస్యలను ప్రత్యక్షంగా చూయించారు. మేయర్ ఆదేశాలతో జెసిబి,బ్లేడ్ ట్రాక్టర్,చైన్ జెసిబి,బాబ్ కార్ట్,జెట్టిశీగ్ యంత్రం,పారిశుద్ధ్య సిబ్బంది సహాయంతో పికె.రామయ్య కాలనీ పట్టణ ప్రకృతి వనం ప్రక్కన ఉన్న వీధుల్లో పూడుక పోయి ఉన్న ఉపరి తల కాలువను పూర్తిగా శుభ్రం చేయించారు.తుప్పలు, పొదలు,పిచ్చి చెట్లు పెరిగి చెట్ల కొమ్మలు రోడ్డు మీదకు వచ్చి నడవడానికి కూడా వీల్లేకుండా ఉన్న వీధుల్లో బ్లేడ్ యంత్రం సహాయంతో వాటిని తొలగించారు.దీంతో దారులు విశాలంగా మారాయి.పట్టణ ప్రకృతి వనంలో పెరిగిన పిచ్చి చెట్లను కూడా తొలగించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూగర్భ జలాలు పెరగడానికి రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఎక్కువ సంఖ్యలో నిర్మించవలసియున్న దృష్ట్యా ఈ స్థలంలో ఇంకుడు గుంతల ఏర్పాటుకు గుంతలు తీసి సిద్ధం చేశారు.కార్యక్రమం అనంతరం మేయర్ మాట్లాడుతూ కాలనీ ఏర్పడిన నాటి నుండి కూడా కాలువల్లో పూడిక తీసిన ఆనవాళ్ళు లేవని,ఎంఎల్ఎ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో పూడిక తొలగించడానికి అవసరమైన పక్షంలో ఒకటవ డివిజన్ లోనే మరికొన్ని రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపడతామని,గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పి.కె రామయ్య కాలనీలో ఎశీఎల్ఎ చొరవతో రహదారులు విశాలంగా నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు.యుజిడి ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలిపోయిన యుజిడి,రోడ్లను కూడా డి ఎం ఎఫ్ టి,ఎస్ టి పి సి,సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో మునిసిపల్ సిబ్బంది చాలా బాగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు. డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ ఏళ్ల తరబడి కాలువల్లో నిలిచిపోయిన పూడిక తొలగింపు ఇప్పుడు జరుగుతున్నదని తెలిపారు.ఎంఎల్ఎ కృషితో అభివృద్ధి చురుగ్గా జరుగుతున్నదని,ఇంకా ఏమైనా సమస్యలుంటే దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ,కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఋతుపవన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వర్షాకాలం రాకముందే కాలువల్లో పూడిక తొలగించే పనులను ప్రారంభించడం జరిగిందని,వరద ప్రభావం ఉండే మురుగునీటి కాలువలలో పూడిక తొలగింపు పనులు చురుగ్గా సాగుతున్నాయని,వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి మరింత మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంగళ బాపు,నగర పాలక సంస్థ ఎస్ఇ గురువీర,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎఇ తేజస్విని,సానిటరి ఇన్స్పెక్టర్ సంపత్, సీనియర్ అకౌంటెంట్ రాజ్ కుమార్,జవాన్ సూర్య,నగర పాలక సంస్థ సిబ్బంది,మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





రామగుండం,మే 30 :- రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ మాట్లాడుతూ "ప్రజా సంక్షేమం,పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాల విస్తరణలో శ్రీధర్ బాబు రాష్ట్రానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.ఇలాంటి నాయకుడు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని" తెలిపారు.నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ, "శ్రీధర్ బాబు ప్రజల మనిషిగా, అంకితభావం కలిగిన నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ "రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి,ఐటీ రంగ విస్తరణలో శ్రీధర్ బాబు సేవలు చిరస్మరణీయమైనవి.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరిన్ని విజయాలు అందించాలని కోరుకుంటున్నాను" తెలిపారు.అనంతరం నాయకులు మంత్రి శ్రీధర్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజా సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని

## ఉద్యోగ విరమణ పొందిన బచ్చ ప్రవీణ్ కుమార్ కు ఘనంగా సన్మానం



రామగుండం, మే 30 - సింగరేణి సంస్థలో 39 సంవత్సరాలపాటు సుదీర్ఘకాలం సేవలందించి ఆర్జీ-3 ఓసియం-1లో ఈపీ ఫిట్టర్గా ఉద్యోగ విరమణ పొందిన కార్మిక క్రీడాకారుడు బచ్చ ప్రవీణ్ కుమార్ ను అధికారులు,కార్మిక సంఘాల నాయకులు,సహోద్యోగులు ఘనంగా సన్మానించి,వీడ్కోలు పలికారు. శనివారం ఓసియం-1 బేస్ వర్క్షాప్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రవీణ్ కుమార్,ప్రభావతి దంపతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ క్రమశిక్షణ,నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. విధుల్లో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడంతోపాటు అందరితో స్నేహపూ ర్వకంగా మెలిగేవారని ప్రశంసించారు. అత్యుత్తమ నైపుణ్యం కలి గిన ఉద్యోగిని సంస్థ కోల్పోవడం నష్టమే అయినప్పటికీ ఉద్యోగ విరమణ అనివార్యమని పేర్కొన్నారు.అనంతరం ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టు సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్ కుమార్ను సన్మానించి షటిల్ రాకెట్ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్,పాపయ్య,సుధాకర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వర్ రావు,నసీర్ అహ్మద్,రఘు కుమార్, సత్యనారాయణ,సాయి స్వరూప్,కార్మిక సంఘాల నాయకులు నక్క రమేష్, సదానందం,క్రీడాకారులు హరికిషన్,ముకేశ్ కుమార్, చంద్ర పాల్, శేషగిరి,అల్లం రమేష్, కేఎల్ఎన్ ప్రసాద్,గంధం శ్రీనివాస్,నరసింహారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శివ,బుగ్గాజి,జక్కుల దామోదర్,పూర్ణాకర్, వాసు,రవి,శ్రీనివాస్,శ్రీకాంత్ తదితరులు పాల్గొ

## జిడికె 11వ ఇంక్లైన్ పిట్ ఇంజనీర్ రాందాస్ కు ఘన సన్మానం

:- పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటీయుసి నాయకులు.



రామగుండం,మే 30. :- సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో పిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన రాందాస్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో గని పై ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను రాందాస్ దంపతులకు పూల బొకే అందించి,శాలువా కప్పి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.రాందాస్ దంపతుల శేష జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులతో పాటు ఏఐటియుసి నాయకులు సిద్దమల్ల రాజు,నాయిని శంకర్, గొడిశల నరేష్,జాన్ కెనడీ, జక్కుల శ్రీనివాస్,పర్లపెల్లి రామస్వామి తదితరులు పాల్గొని రాందాస్ సేవలను కొనియాడుతూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం



రామగుండం,మే 30 :- రామగుండం కార్పొరేషన్ 57వ డివిజన్ గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గులాబ్ ముస్తఫా(అబ్బు) ఇటీవల గుండె పోటుతో మరణించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం పార్టీ నాయకులతో కలిసి గులాం ముస్తఫా ఇంటికి వెళ్లారు. కుటుంబాన్ని కలిసి సానుభూతి ప్రకటించారు.వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు.ఇదే క్రమంలో ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు.ఫౌండేషన్ తరపున తన వంతుగా చేయూతను అందించినట్లు పేర్కొన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్

# ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన



**తుర్కపల్లి ,మే 30**

తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు యుద్ధాల ప్రభావంతో పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరిగిన విషయం ప్రజలకు తెలుసునని అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో ఇంధన ధరలను పరిశీలించి తెలంగాణ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించి వ్యాట్ తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం పైన చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. కేవలం ప్రచార కార్యక్రమాలు, రీల్స్ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్ ,జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్ ,గుండెబోయిన మల్లేశం, చిలుకూరి రమేష్ పాల్గొన్నారు

# మోటర్ పంప్ సెట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, మే 30**



తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో పోచమ్మ గుడి వద్ద గల బోరు కు బిగించిన మోటర్ పంప్ సెట్ ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, సర్పంచ్ సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు సభ్యులు పిడుగు కావ్య కరుణాకర్, తోడేటి సత్యనారాయణ, తిరుమని నరేష్, సొల్లేటి రాజు, గ్రామస్తులు గోనె మధు, తోడేటి శ్రీరాములు, ఆనందచారి, పిడుగు శ్రీను, పిడుగు కిష్టయ్య, వెంకటేష్ ,మేకల సుధాకర్ పాల్గొన్నారు

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి ,మే 30**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన చిన్నూరి భాను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబానికి 5000 రూపాయలు, గ్రామానికి చెందిన గోర్ల లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ







**దౌల్తాబాద్,మే 30**

మండల పరిధిలోని చెట్ల నర్సపల్లి గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దుబాషి లక్ష్మీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అలాగే కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేసి నీడ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పనివేళల్లో విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబాషి భాస్కర్, కాంగ్రెస్ యూత్ నాయకులు బాల్ శేఖర్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో విద్యారంభ సర్టిఫికెట్లు, యూనిఫాంల పంపిణీ.







**దౌల్తాబాద్ మే 30**

దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని మొదటి తరగతికి ప్రవేశిస్తున్న చిన్నారులకు విద్యారంభ సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు అంగన్వాడి ప్రీ-స్కూల్ పిల్లలకు యూనిఫాంలను సర్పంచ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ప్రీ-స్కూల్ పిల్లల నమోదు డ్రైవ్ను నిర్వహించి తల్లిదండ్రులకు అంగన్వాడి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రీ-స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తండ్రులు, చిన్నారులు, ఆయాలు తదితరులు హాజరై విజయవంతం చేశారు. గ్రామంలో ప్రతి చిన్నారి అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన ప్రాథమిక విద్యతో వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సూపర్వైజర్ గిరిజ, ఉప సర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, వార్డ్ మెంబర్ మద్దెల భాగ్యలక్ష్మి మల్లేష్, అంగన్వాడి టీచర్లు నాగాంజలి, రేఖ పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటతో చిన్నారుల భవిష్యత్కు బలమైన పునాది

**కోనాపూర్ అంగన్వాడి కేంద్రంలో యూనిఫాంల పంపిణీ**

**ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచన**



**దౌల్తాబాద్,మే 30**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట--అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ సెక్టార్లో ఉన్న కోనాపూర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అందె రుక్మిణి రాజిరెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాల్యంలోనే విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సామాజిక నైపుణ్యాల అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులకు యూనిఫాంలు, పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, విద్యా సామగ్రి

# 1000 రోజుల ప్రాముఖ్యతపై గర్భిణీలకు అవగాహన.

**దౌల్తాబాద్ మే 30**

దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతల కోసం మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో తొలి 1000 రోజుల పాత్ర, పోషకాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై వివరించారు. అనంతరం గర్భిణీలకు దుస్తుల పంపిణీ చేశారు. అలాగే అమ్మ మాట,అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి, అంగన్వాడి సేవల వినియోగం, పిల్లల సమగ్ర అభివృద్ధి, పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజ స్వామి, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్, అంగన్వాడి

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co